పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (ఆం.ప్ర)
MISSION FOR ELIMINATION OF POVERTY IN MUNICIPAL AREAS
Department of Municipal Administration & Urban Development, GoAP

నుండి,
మిషన్ డైరెక్టర్,
మెప్మా, ఆంధ్రప్రదేశ్,

వరకు,
ప్రాజెక్ట్ డైరెక్టర్ లందరికీ,
జి.వి.ఎం.సి. మరియు వి.ఎం.సి. పి.వో. కు
మెప్మా, ఆంధ్రప్రదేశ్.

**Lr.Roc.No.412/H&N/D2/2012. date.5.01.2017**

**విషయం:** మెప్మా – పౌష్టికాహార అవగాహనా కార్యక్రమంలో భాగంగా "మెప్మా ఫుడ్ ఫెస్టివల్" ఏర్పాటు మార్గదర్శకాల గురించి – మిషన్ డైరెక్టర్ గారి ఆదేశానుసారం ...

******

జనవరి 2017 వ నెలలో సంక్రాంతి పండుగ ఉత్సవాలను పురస్కరించుకుని అన్ని జిల్లాల ప్రధాన నగరాలలో మెప్మా ఫుడ్ ఫెస్టివల్ ను నిర్వహించుటకు ప్రతిపాదించటమైనది. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం పట్టణ ప్రజలకు మరియు స్వయం సహాయక సంఘ సభ్యులకు పౌష్టికాహారము వలన కలుగు ప్రయోజనాలపై అవగాహన కల్పించటంతోపాటు తక్కువ ఖర్చులో ఎక్కువ పోషక విలువలున్న ఆహార తయారీ విధానాలను తెలియచేయడం మరియు పౌష్టికాహారాన్ని తయారుచేస్తున్న మహిళా ఆరోగ్య సమితి సభ్యులకు వారి ఉత్పత్తులను ప్రోత్సహించుటకు మరియు ప్రచారాన్ని కల్పించుటకు ఒక వేదికను ఏర్పాటుచేయుట.

ఈ కార్యక్రమాన్ని అన్ని జిల్లాలలోని ప్రధాన నగరాల (Head Quarter) నందు ఆయా జిల్లాల కలెక్టర్ లేక ఏ ఇతర శాఖల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న సంక్రాంతి ఉత్సవాలలో వారి సమన్వయముతో మెప్మా ఫుడ్ ఫెస్టివల్ ను నిర్వహించ వలెను. టెంట్, షామియానా, బ్యానర్, ఫొటో డాక్యుమెంటేషన్ నిమిత్తం ఒక్కొక్క మెప్మా ఫుడ్ ఫెస్టివల్ కు రూ.5,000/-లకు మించకుండా సి.బి.టి. నిధులనుండి వినియోగించుకోగలరు.

కావున పథక సంచాలకులందరూ సదరు కార్యక్రమ విజయవంతగా అమలు జరుగుటకు తగు చర్యలు చేపట్టి కార్యక్రమము పూర్తయిన పిమ్మట సంబంధిత నివేదికలను మెప్మా ప్రధానకార్యాలయానికి పంపగలరు.

(signature)
మిషన్ డైరెక్టర్ 5.1.17
మెప్మా